| | |
|---|---|
| Publication | Eenadu |
| Date | 16th June 2018 |
| Headline | Fourth Partner gets $70 mn funds |
| Location | Hyderabad |

### హైదరాబాద్ కంపెనీలో

# రూ.455 కోట్ల

## 'రైజ్ ఫండ్' పెట్టుబడులు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ఫోర్త్ పార్టనర్ ఎనర్జీ కంపెనీలో 'ద రైజ్ ఫండ్' 7 కోట్ల డాలర్ల (దాదాపు రూ. 455 కోట్లు) పెట్టుబడులు పెట్టింది. టీపీజీ గ్రోత్ రైజ్ ఫండ్‌ను నిర్వహిస్తోంది. సామాజిక, పర్యావరణ పరంగా సానుకూల ప్రభావాన్ని చూపే వ్యాపారాల్లో రైజ్ ఫండ్ పెట్టుబడులు పెడుతుంది. దేశంలో రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ప్రాజెక్టులకు సమగ్ర సొల్యూషన్లను అందిస్తున్న కంపెనీల్లో ఫోర్త్ పార్టనర్ ఎనర్జీ ప్రధాన కంపెనీ. దీన్ని 2010లో వివేక్ సుబ్రమణియన్, సఫి ధోరజివాలా, వికాస్ సాలుగూటి నెలకొల్పారు. డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ మేనేజిమెంట్ కంపెనీ అయిన ఫోర్త్ పార్టనర్ ఈ రంగంలో ప్రాజెక్టులను రూపొందించడం, నిర్మించడం, రుణాలు అందించే సంస్థలతో అనుసంధానం చేయడం వంటి సమగ్ర సేవలను అందిస్తోంది. తాజాగా లభించిన పెట్టుబడులను రూఫ్‌టాప్ సౌర విద్యుత్‌ప్రాజెక్టుల రంగంలో మరింత పట్టు సాధించడానికి వినియోగించనున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు వివేక్ సుబ్రమణియన్ తెలిపారు. కంపెనీకి కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు తదితరాలు ఖాతాదారులుగా ఉన్నాయి. ఇప్పటి వరకూ 22 రాష్ట్రాల్లో 1,500 ప్రాజెక్టులను కంపెనీ పూర్తి చేసింది. 2022 నాటికి ఒక గిగావాట్ డిస్ట్రిబ్యూటెడ్ సోలార్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తాజా నిధులతో ఈ లక్ష్యాన్ని అధిగమించగలమని సుబ్రమణియన్ చెప్పారు.